


# ఆయనే

**మూలవాక్యము:- కొలస్సీ 1:17:**

ఆయన అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు; **ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు.**

ఆయనే అనగా **"ఆయన"** అని పిలువ కలిగినవాడు ఆయన తప్ప వేరెవరూ లేరని అర్థం. ఈ అంశం ధ్యానిస్తుండగా ఆయనలోని ప్రత్యేకతలు **"ఆయన"** మాత్రమే చేయగల కార్యములు మనకు అర్థమౌతాయి.

**ఆయనలోని ప్రత్యేకతలు:-**

**1. మనలను పుట్టించిన దేవుడు ఆయనే:- కీర్తన 100:3** యెహోవాయే దేవుడని తెలిసికొనుడి. **ఆయనే** మనలను పుట్టించెను. మనము ఆయన వారము మనము ఆయన ప్రజలము ఆయన మేపు గొఱ్ఱెలము.

**ద్వితి 32:6** బుద్ధిలేని అవివేక జనమా, ఇట్లు యెహోవాకు ప్రతికారము చేయుదురా? ఆయన నిన్ను సృష్టించిన తండ్రి కాదా? **ఆయనే** నిన్ను పుట్టించి స్థాపించెను.

**2. ఆశ్రయమైయున్న దేవుడు - నేను నమ్ముకొను నా దేవుడు ఆయనే:- కీర్తన 91:2 ఆయనే** నాకు ఆశ్రయము నా కోట నేను నమ్ముకొను నా దేవుడని నేను యెహోవాను గూర్చి చెప్పుచున్నాడు.

**3. ఆశ్రయదుర్గమైన దేవుడు ఆయనే:- కీర్తన 62:6 ఆయనే** నా ఆశ్రయదుర్గము నా రక్షణధారము ఎత్తయిన నా కోట **ఆయనే,** నేను కదలింపబడను.

**4. ఎత్తయిన నా కోట ఆయనే:- కీర్తన 62:2** ఎత్తయిన నా కోట **ఆయనే,** నేను అంతగా కదలింపబడను. ఎన్నాళ్లు మీరు ఒకని పైబడుదురు.

**5. మనకు కేడెము ఆయనే:- కీర్తన 33:21** మన ప్రాణము యెహోవా కొరకు కనిపెట్టుకొనుచున్నది. **ఆయనే** మనకు కేడెమునైయున్నాడు.

**6. జనముల అల్లరిని చల్లార్చువాడు ఆయనే:- కీర్తన 65:7 ఆయనే** సముద్రముల ఘోషను వాటి తరంగముల ఘోషను అణచువాడు జనముల అల్లరిని చల్లార్చువాడు.

❖ **అన్యజనులలో ఏలువాడు ఆయనే:- కీర్తన 22:28** రాజ్యము యెహోవాదే అన్యజనులలో ఏలువాడు **ఆయనే.**

**7. ప్రతిదండన చేయు దేవుడు ఆయనే:- కీర్తన 18:47** ఆయన నా నిమిత్తము ప్రతిదండన చేయు దేవుడు జనములను నాకు లోపరుచువాడు **ఆయనే.**

**8. నా చేతులకు యుద్ధము నేర్పువాడు ఆయనే:- కీర్తన 18:34** నా చేతులకు యుద్ధము నేర్పువాడు **ఆయనే.** నా బాహువులకు ఇత్తడి విల్లును ఎక్కుపెట్టును.

**9. నాకు బలము ధరింపజేయువాడు ఆయనే:- కీర్తన 18:32** నాకు బలము ధరింపజేయువాడు **ఆయనే** నన్ను యథార్థ మార్గమున నడిపించువాడు **ఆయనే.**

**10. ఆయనే నిజమైన దేవుడు:- 1యోహా 5:20** మనము దేవుని కుమారుడైన యేసు క్రీస్తునందున్న వారమై సత్యవంతుని యందున్నాము. **ఆయనే** నిజమైన దేవుడును నిత్య జీవమునైయున్నాడు.

**11. సామర్థ్యము కలుగజేయువాడు ఆయనే:- ద్వితి 8:18** కాగా నీ దేవుడైన యెహోవాను జ్ఞాపకము చేసికొనవలెను. ఏలయనగా తాను నీ పితరులతో ప్రమాణము చేసినట్లు తన నిబంధనను నేటి వలె స్థాపింపవలెనని మీరు భాగ్యము సంపాదించుకొనుటకై మీకు సామర్థ్యము కలుగజేయువాడు **ఆయనే.**

**12. ఆయనే మహా దేవుడు:- ద్వితి 10:17** ఏలయనగా నీ దేవుడైన యెహోవా పరమ దేవుడును పరమ ప్రభువునైయున్నాడు. **ఆయనే** మహాదేవుడు పరాక్రమవంతుడు భయంకరుడైన దేవుడు. ఆయన నరుల ముఖమును లక్ష్యపెట్టనివాడు, లంచము పుచ్చుకొననివాడు.

**13. ఆయనే వారికి స్వాస్థ్యము:- యెహో 13:33** లేవీ గోత్రమునకు మోషే స్వాస్థ్యము పంచిపెట్టలేదు. ఏలయనగా ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా వారితో సెలవిచ్చినట్లు **ఆయనే** వారికి స్వాస్థ్యము.

**14. పెంటకుప్ప మీది నుండి లేవనెత్తువాడు ఆయనే:-1 సమూ 2:8** దరిద్రులను అధికారులతో కూర్చుండబెట్టుటకును మహిమ గల సింహాసనమును స్వతంత్రింపజేయుటకును వారిని మంటిలో నుండి యెత్తువాడు **ఆయనే** లేమి గల వారిని పెంటకుప్ప మీది నుండి లేవనెత్తువాడు **ఆయనే.** భూమి యొక్క స్తంభములు యెహోవా వశము, లోకమును వాటి మీద ఆయన నిలిపియున్నాడు.

**15. ఆయనే నాకు రక్షకుడు :- 2 సమూ 22:3** నా దుర్గము, నేను ఆయనను ఆశ్రయించుదును. నా కేడెము నా రక్షణ శృంగము నా ఉన్నత దుర్గము నా ఆశ్రయస్థానము. **ఆయనే** నాకు రక్షకుడు బలాత్కారుల నుండి నన్ను రక్షించువాడవు నీవే.

**16. సరిహద్దులలో సమాధానము కలుగజేయువాడు ఆయనే:- కీర్తన 147:14** నీ సరిహద్దులలో సమాధానము కలుగజేయువాడు **ఆయనే.** మంచి గోధుమలతో నిన్ను తృప్తిపరచువాడు **ఆయనే.**

**17. భూమికి ఆజ్ఞనిచ్చువాడు ఆయనే:- కీర్తన 147:15** భూమికి ఆజ్ఞనిచ్చువాడు **ఆయనే.** ఆయన వాక్యము బహు వేగముగా పరుగెత్తును.

**18. మీరు భయపడవలసిన వాడు ఆయనే యెష 8:13** సైన్యములకధిపతియగు యెహోవాయే పరిశుద్ధుడనుకొనుడి. మీరు భయపడవలసిన వాడు **ఆయనే**, ఆయన కోసరమే దిగులుపడవలెను. అప్పుడాయన మీకు పరిశుద్ధ స్థలముగానుండును.

**19. నాకు బలము ఆయనే:- యెష 12:2** ఇదిగో నా రక్షణకు కారణభూతుడగు దేవుడు, నేను భయపడక ఆయనను నమ్ముకొనుచున్నాను. యెహోవా యెహోవాయే నాకు బలము **ఆయనే**. నా కీర్తనకాస్పదము ఆయన నాకు రక్షణా ధారమాయెను.

**20. శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేయువాడు ఆయనే:- యెష 40:29** సొమ్మసిల్లిన వారికి బలమిచ్చువాడు **ఆయనే.** శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేయువాడు **ఆయనే.**

**21. ఆయనే తొలకరి వర్షమును, కడవరి వర్షమును కురిపించువాడు:- యిర్మీ 5:24** వారు రండి మన దేవుడైన యెహోవా యందు భయభక్తులు కలిగియుందము, **ఆయనే** తొలకరి వర్షమును, కడవరి వర్షమును దాని దాని కాలమున కురిపించువాడు గదా; నిర్ణయింపబడిన కోతకాలపు వారములను ఆయన మనకు రప్పించునని తమ మనస్సులో అనుకొనరు.

**22. ఆయనే జీవము గల దేవుడు, సదాకాలము ఆయనే రాజు:- యిర్మీ 10:10** యెహోవాయే నిజమైన దేవుడు, ఆయనే జీవము గల దేవుడు, సదాకాలము **ఆయనే** రాజు, ఆయన ఉగ్రతకు భూమి కంపించును, జనములు ఆయన కోపమును సహింపలేవు.

**23. ఆయనే యుగయుగములుండువాడు:- దాని 6:26** నా సముఖమున నియమించినదేమనగా నా రాజ్యములోని సకల ప్రభుత్వములయందుండు నివాసులు దానియేలు యొక్క దేవునికి భయపడుచు ఆయన సముఖమున వణకుచుండవలెను. **ఆయనే** యుగయుగములుండువాడు, ఆయన రాజ్యము నాశనము కానేరదు, ఆయన ఆధిపత్యము తుదముట్టున కుండును.

**24. గాలిని పుట్టించువాడును ఆయనే:- ఆమోసు 4:13** పర్వతములను నిరూపించువాడును గాలిని పుట్టించువాడును **ఆయనే.** ఉదయమున చీకటి కమ్మజేయువాడును మనుష్యుల యోచనలు వారికి తెలియజేయువాడును ఆయనే; భూమి యొక్క ఉన్నత స్థలము మీద సంచరించు దేవుడును సైన్యములకు అధిపతియునగు యెహోవా అని ఆయనకు పేరు.

**25. ఆయనే రక్షించును:- మత్తయి 1:21** తన ప్రజలను వారి పాపముల నుండి **ఆయనే** రక్షించును. గనుక ఆయనకు యేసు (యేసు అను శబ్దమునకు రక్షకుడని అర్థము.) అను పేరు పెట్టుదువనెను.

**26. నాకంటె ముందటి వాడు ఆయనే:- యోహా 1:30** నా వెనుక ఒక మనుష్యుడు వచ్చుచున్నాడు; ఆయన నాకంటె ముందటి వాడాయెనని నేనెవరిని గూర్చి చెప్పితినో **ఆయనే** యీయన.

**27. ఆయనే పరిశద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువాడు:- యోహా 1:33** నేను ఆయనను ఎరుగనైతిని గాని నీళ్లలో (లేక నీళ్లతో) బాప్తిస్మమిచ్చుటకు నన్ను పంపినవాడు నీవెవని మీద ఆత్మ దిగి వచ్చి నిలుచుట చూతువో **ఆయనే** పరిశద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువాడని నాతో చెప్పెను.

**28. ఆయనే శిరస్సు:- కొలస్సీ 1:18** సంఘము అను శరీరమునకు **ఆయనే** శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యముకలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలో నుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను.

**ముగింపు:-**

**"ఆయన మా ఆయనే"** అనే ఏ స్త్రీ కూడా తన భర్తను గురించి చెప్పజాలదు. ఎందుకంటే అది విపరీత అర్థాలకు దారి తీస్తుంది. అయితే ఎవరినో ఒకరిని చూపించి **"ఆయనే మా ఆయన"** అని ధైర్యంగా చెప్పగలుగుతుంది. ఈ రోజు అనేక మంది ఈ లోకాన్ని పుట్టించిన దేవున్ని మనుష్యులను పుట్టించిన దేవున్ని తీసుకెళ్లి అందరి దేవుళ్లలో యేసు క్రీస్తు ఒకడు అన్నట్లు మాట్లాడుతున్నారు. యేసు క్రీస్తు అనేక మంది దేవుళ్లలో ఒకడు కాదు. **ఆయనే** దేవుడు, రాజు, రక్షకుడు, పరలోకానికి మార్గము అని పరిశుద్ధ గ్రంథం తెలియజేస్తుంది.

**గనుక "ఆయనే" గురిగా కలిగి, దేవునిగా కలిగి ఈ లోకంలో జీవించుదాం.**

**అట్టి కృప ఆత్మ దేవుడు మనకందరికి దయ చేయును గాక. ఆమేన్...**